# Closing Ceremony of

# Foundation Course for scientists and faculty members of

# Acharya NG Ranga Agricultural University

# Feb. 15, 2018

## Press Coverage

**by**

**G. Aneeja**
**ACTO**
**NAARM, Hyderabad**

హైదరాబాద్ వార్త
శుక్రవారం 16, ఫిబ్రవరి 2016 16 పేజీలు

# నైపుణ్యం, సేవలతో వ్యవసాయ సమగ్ర అభివృద్ధి : పూర్ణచందర్‌రావు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : నైపుణ్యాలతో కూడిన సేవలను వ్యవసాయ రంగానికి అందించటం ద్వారా సమగ్రాభివృద్ధి సాధించవచ్చని జె.పూర్ణ చంద్రరావు అన్నారు.జాతీయ వ్యవసాయ పరిశోధనా యాజమాన్య సంస్థ(నార్మ్)లో జరిగిన ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు,అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు ఫౌండేషన్ శిక్షణా కార్యక్రమం ముగింపు ఉత్సవంలో బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి,తెలంగాణ డిసిపి జె.పూర్ణచంద్ర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి పరంగా ఎదగటానికి ఆర్థిక క్రమశిక్షణతో పాటు కుటుంబం కూడా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.ఈ శిక్షణ ముఖ్యంగా జాతీయ,అంతర్జాతీయ వ్యవసాయ విద్య, పరిశోధన పరిస్థితులు, పరిశోధన యాజమాన్యం,సైన్స్ పరిశోధనా పత్రాల తయారి,పరిశోధనాశాల తయారి పద్ధతి తదితర శిక్షణను ఇచ్చారు.నెల రోజుల శిక్షణ పొందిన సుమారు 48 మంది శాస్త్రవేత్తలతో పాటు,అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు నార్మ్ డైరెక్టర్ డా.సి.హెచ్ శ్రీనివాసరావు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధికి ఈ యువతరం శాస్త్రవేత్తలందరూ తమవంతు కృషి చేస్తే రైతులు సంతోషంగా ఉంటారన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలకు ప్రాథమిక శిక్షణ సిరీస్‌లో ఇది ఐదవదని ఇంతకు ముందు శ్రీ వెంకటేశ్వర వెటరినరీ యూనివర్సిటీ,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయంలో కూడా ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆర్గానిక్ వ్యవసాయంలో ఉన్న పోకడలు,సవాళ్ళను ఎదుర్కొటానికి తగిన



శిక్షణ పూర్తి చేసుకున్న శాస్త్రవేత్తలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న పూర్ణచందర్ రావు

పద్ధతులు,పద్ధతులు తీసుకోవటం ద్వారా పెరిగిపోతున్న జనాభా తిండి కొరత తీర్చడానికి వారిని ఉత్సాహించారు.ఈ కార్యక్రమంలో నార్మ్ శాస్త్రవేత్తలు డా.కె.కరీముల్లా,డా.సుమంత్ కుమార్, డా.ఎస్.కె సోమ్, డా.దస్తగిరి, డా.ఆర్.కె.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
శుక్రవారం 16-2-2018
24|7 హైదరాబాద్

# ముగిసిన ఫౌండేషన్ శిక్షణ

రాజేంద్రనగర్: శాస్త్రవేత్తలు నైపుణ్యతతో కూడిన సేవలను వ్యవసాయ రంగానికి అందించటం ద్వారా సమగ్రాభివృద్ధికి సాయపడవచ్చని జె.పూర్ణచంద్రరావు సూచించారు. జాతీయ వ్యవసాయ పరిశోధనా యాజమాన్య సంస్థ(నార్మ్)లో కొత్తగా నియమితులైన 48మంది శాస్త్రవేత్తలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు నెల రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం నార్మ్‌లోని సమావేశ మందిరంలో ముగింపు ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వవిద్యార్థి, తెలంగాణ అడిషనల్ డీజీపీ జె.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... వృత్తి పరంగా ఎదగడానికి, ఆర్థిక క్రమశిక్షణతో పాటు కుటుంబం కూడా కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

వ్యవసాయ రంగంలో పేరొందిన ప్రముఖ శాస్త్రవేత్తలతో వెబినార్ ద్వార వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ తరగతులు నిర్వహించారు. నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్.శ్రీనివాస్‌రావు సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. డాక్టర్ కె.కరీముల్లా, డాక్టర్ సుమంత్‌కుమార్, డాక్టర్ సోమ్, డాక్టర్ దస్తగిరి, డాక్టర్ జి.ఆర్.కె మూర్తి, డాక్టర్ తమ్మరాజు, డాక్టర్ కృష్ణన్‌లు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందజేస్తున్న, జె.పూర్ణచంద్రరావు

# వ్యవసాయ రంగాకి సాంకేతిక జోడిస్తే సమగ్రాభివృద్ధి సాధించొచ్చు



శాస్త్రవేత్తల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర అదనపు డీజీపీ పూర్ణచందర్‌రావు

**• అదనపు డీజీపీ పూర్ణచందర్‌రావు**

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15: వ్యవసాయ రంగాభివృద్ధికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తే సమగ్రాభివృద్ధి సాధించవచ్చునని తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ పూర్ణచందర్‌రావు అన్నారు. రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధనా యాజమాన్య సంస్థ (నార్మ్)లో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు (ఫౌండేషన్ బీ) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలంటే శాస్త్ర పరిజ్ఞానం రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయరంగంలో మారిన పరిస్థితులకు అనుగుణమైన శాస్త్ర, సాంకేతికతను రైతులకు చేరేలా శాస్త్రవేత్తలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో తలెత్తే సవాళ్లను ఎదుర్కొనే విధంగా శాస్త్రవేత్తలు ఆ కృషి చేయాలన్నారు. ప్రధానంగా సాగుఖర్చులు తగ్గించి సంప్రదాయ వ్యవసాయం చేసేలా రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందించాలన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన శాస్త్రవేత్తలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. రానున్న కాలంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేలా కృషి చేయాలన్నారు. శిక్షణలో జాతీయ, అంతర్జాతీయ వ్యవసాయ విద్య, పరిశోధనా, యాజమాన్యం, పరిశోధన పత్రాల తయారీ పద్ధతి, విస్తరణ, మానవ వనరుల యాజమాన్యం తదితర అంశాలపై బోధించారన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకొన్న శాస్త్రవేత్తలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. నార్మ్ డైరెక్టర్ సిహెచ్.శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు కేవీమోహన్, డాక్టర్ సుమంత్‌కుమార్, డాక్టర్ ఎస్‌కే సోము, డాక్టర్ దస్తగిరి, డాక్టర్ తమ్మిరాజు, డాక్టర్ కృష్ణన్ పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధనా యాజమాన్య సంస్థ (నార్మ్)లో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ పూర్ణచందర్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సర్టిఫికెట్లను అందజేశారు.

–రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15